యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu    www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
**TELUGU FORTNIGHTLY**
**REGD. NEWS PAPER**

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 16
ఎడిటర్ : వై.కనకరాజు
2016 ఏప్రిల్ 1-15
పేజీలు : 8

PUBLISHED FROM **VISAKHAPATNAM**    CHRISTAVANAADU WhatsApp : 8333012184

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★



ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!



## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**యు.పి.ఎఫ్.**
ఆదివారపు సాయంకాల ఆరాధన
**ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్**
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.

బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.




భగవంతున్ని నమ్మనివాళ్లు కోటికొక్కరే! అలాగే భగవంతున్ని సంపూర్ణంగా నమ్మేవాళ్లూ కోటికొక్కరే!!
-గరికపాటి నరసింహారావు
హైద్రాబాద్



భవిష్యత్తు మార్చడానికి గొప్ప ప్రసంగము అక్కర్లేదు, ఒక్క మాట చాలు.
సామ్యూల్ ఆర్.పట్టా
హైద్రాబాద్



లాజిక్‌లు ఎవరూ నమ్మరు. అందరికీ మ్యాజిక్‌లే కావాలి. అందుకే మన దగ్గర సైంటిస్ట్‌ల కన్నా బాబాలే ఫేమస్!
- అల్లు అర్జున్, జులాయి సినిమాలో





# మహిమోన్నతుడు

**ఆయన ఇశ్రాయేలులో తన్ను తాను 'మహిమోన్నతుని' గా కనబరుచుకొనును. ★**


నేడు లోకాన క్రైస్తవులుగా పిలువబడు వారందరని గూర్చి పరిశుద్ధగ్రంథమైన బైబిలు ఇస్తున్న సాక్ష్యం... దేవుని ఇశ్రాయేలు వారని! క్రీస్తును బట్టి క్రైస్తవులందరిని గూర్చి దేవుని 'ఇశ్రాయేలీయులుగా' వ్రాయబడింది. వారిలో ప్రభువైన యేసుక్రీస్తే 'మహిమోన్నతుడని'గా పై లేఖనం సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనందరం ఆయనను 'మహిమో న్నతుని'గా కీర్తించుట, ప్రకటించుట చేస్తున్నాం. ఒకవిధంగా యేసును గూర్చి ఆలోచిస్తే ఆయన సర్వలోకంలో 'మహిమో న్నతుని'గా అగుపిస్తారు. అదెట్లు? అన్న ప్రశ్నకు 'క్రీస్తుశకమే' జవాబు. ఆ విధంగా తన పేరును బట్టి చరిత్రను వ్రాయునట్లు చేసుకున్న విధానం 'మహిమోన్నతం'..అది చరిత్రకాధారం. ఆలోచించు వారెవరికైనా ఆశ్చర్యకరం. బైబిలు చరిత్రలో ఆధారాలు గల గ్రంథంగా గుర్తించబడింది.

2

### రాజమహేంద్రవరం (రాజమండ్రి) లో

# క్రైస్తవ ఆస్తులు హాంఫట్!

## సూత్రధారి రెవ.టీ.విల్సనా?



తెరవెనకుండి తతంగం నడిపిస్తున్నారన్న చర్చలకు కారణమౌతున్న
రెవ.టీ.విల్సన్ (విశాఖపట్నం)

<u>రాజమహేంద్రవరం / విశాఖపట్నం :</u> రాజమహేంద్రవరంలో విదేశీ మిషనరీల సహకారంతో దేవుని సేవకై కొన్న ఆస్తులు అమ్ముకొంటున్నారని తెలుస్తోంది. కొన్ని ఆస్తుల్ని అమ్మేసి సొమ్ము చేసుకున్నారనీ వింటున్నాం. సేవయెడల భారం కల్గిన విదేశీయులిచ్చిన సొమ్ములతో అవసరానికి మించే ఆస్తులు కొంటున్న మోసగాళ్లు ఎక్కువైపోవుట, అదీ వారు సేవకుల ముసుగు వేసుకొనుట చూస్తుంటే ఆశ్చర్యమేస్తుందంటున్నారు ఈ విషయం తెలిసినోళు ..**"శాక్రిఫైజ్ చేసిన తరాలనుంచి శాక్రిఫైజ్ అంటే ఏంటో తెలియని, ఆస్తులను కూర్చుకుని, అమ్ముకునే తరాలు పుట్టుకొస్తున్నాయి".** అని ప్రముఖ అడ్వకేట్, ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ సంఘ నాయకులు పి.సుందర్ సింగ్ గారు చెప్పిన దానికి ఓ సాక్ష్యంగా కనబడక మానదు ఇప్పుడు మీరు చదవబోయేది.

(మిగతా 7 లో)



### భీమిలి లో అంబేద్కర్ జయంతి
### క్రిస్టియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే

4&5

# ఫిలిప్ కు సన్మానం!



<u>భీమిలి, విశాఖ జిల్లా :</u> క్రైస్తవానికి గత 140 ఏండ్లగా సాక్ష్యమిస్తున్న ప్రాంతం విశాఖలో భీమిలి. అలాంటి చోట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి నామినేటెడ్ ఎంఎల్ఎ ఫిలిప్ (గుంటూరు నార్త్) కు సన్మానం జరిగింది.

## ACCREDITATION: THE PHENOMENON FOR THEOLOGICAL EDUCATION IN INDIA



**Dr. Nireekshana K. Kancharla**
MA,MA,MBA, M.Div, M.Th, D.Min. (Ph. D, AU, AP)
Director - **Maranatha Veda Patasala** Hyderabad

6

### హైద్రాబాద్‌లో భోజన, వసతి సదుపాయాలు, నామమాత్రపు ఫీజులతో...

# 2 సం॥ల బైబిలు తర్ఫీదు!



డా.ధనరాజు కోట

<u>హైద్రాబాద్ :</u> 'లివింగ్ వర్డ్ థియోలాజికల్ కాలేజి' వారు సిటిహెచ్, బిటిహెచ్ కోర్సులను నామమాత్రపు ఫీజులతో అందిస్తున్నారు. భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. రెండు సంవత్సరాల ఈ కోర్సులో చేరేందుకు 10వ, తరగతి పాస్, ఇంటర్ పై చదివిన వారు అర్హులే! నిష్ణాతులైన అధ్యాపకుల బోధనతోబాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఇమిడే ఉంటుంది. పూర్తి ఎక్విప్‌మెంట్‌తో లైబ్రరీ మరియు ఇంటి వాతావరణం ఈ కాలేజీ ప్రత్యేకత. ఇత్యాది సదుపాయాలెన్నో బైబిలు నేర్చుకునే విద్యార్థులకు కల్పిస్తున్నామన్నారు కాలేజీ డైరెక్టర్ డా.ధనరాజు కోట. ఆసక్తిగలవారు సంప్రదించవచ్చని వారు కోరుతున్నారు.

**లివింగ్ వర్డ్ థియోలాజికల్ కాలేజి, ఫ్లాట్ నెం.: 152, నేతాజి నగర్, కప్ర, ఎ.ఎస్.రావు నగర్. హైద్రాబాద్ మరియు 101, వైయంసిఎ కాంప్లెక్స్, సికింద్రాబాద్ - 500 003, తెలంగాణ. ఫోన్ : 040- 27804433 / 9849272313**

## సాయిబాబా వల్లే కరవు : స్వామి స్వరూపానంద



మహారాష్ట్ర అంతటా ఫకీరు సాయిబాబాను పూజించుటవల్లే కరవొచ్చిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు ద్వారక-శారదపీఠం శంకరాచార్య స్వామి స్వరూపానంద. సాయిబాబా కాళ్ల దగ్గర గణేష్, హనుమాన్ విగ్రహాలను పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. వివాదాస్పదమైన ఈ వ్యాఖ్యలు ప్రజల్ని ఆలోచింపజేస్తాయో లేక మరో దుమారాన్నే రేపుతాయో చూడాల్సిందే!

## ఆలయాల్లోకి ఆడవాళ్లను అనుమతించాల్సిందే! : సుప్రీం

హిందూ దేవాలయాల్లోకి ఆడవాళ్లను అనుమతించాలన్నది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సుప్రీంకోర్టు తుదితీర్పు త్వరలో రానున్నది. అయితే, అప్పుడే కొన్ని దేవాలయాల్లో స్త్రీలను అనుమతించడం మొదలైంది. ఆడవాళ్ల అనుమతి విషయమై హర్షం వ్యక్తం చేస్తూ ఇదో చారిత్రాత్మక విజయమంటున్నారు స్త్రీలు. శబరిమళ సంగతి తేలాల్సి ఉంది. సుప్రీం తుదితీర్పు ఎలా ఉండనుందోనన్న ఉత్కంఠ అందిరిలోనూ నెలకొంది.



## పై పై హంగులు చూసి మోసపోవద్దు! కష్టనష్టాలుండవు, రోగాలుండవు అని చెప్పే బోధకుల యొద్దకు వెళ్లొద్దు!! : జోషన్న

2

విశాఖపట్నం

## పున:రుత్థాన ర్యాలీ



పాస్టర్.ఎం.మోహనరావు

పాస్టర్ ఎం.మోహనరావు మరియు వారి సంఘస్తుల ఆధ్వర్యంలో ప్రతీయేటా జరిగినట్లే ఈయేడూ 'పున:రుత్థాన ర్యాలీ' జరిగింది. అందు పారిశ్రామిక వాడ, గాజువాకలో సేవ చేస్తున్న కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.. ర్యాలీ జరిగిన దూరమంతా జంక్షన్లలో యేసు పున:రుత్థానాన్ని గురించి వారు ప్రకటించారు.

అదేరోజు సాయంత్రం పాస్టర్ ఎం.మోహనరావు తమ గృహంలో కృతజ్ఞతా కూడిక జరిపారు. యేసు పున:రుత్థానాన్ని గురించి వివరించి విశ్వాసులను బలపరిచారు.. పాల్గొన్న ఇతరులను ఆలోచింపజేసారు. ప్రసంగాన్ని బిషప్ ఎం.ఎ.పాల్ చెప్పారు. ముగింపు ప్రార్థనా ఆశీర్వాదాలతోబాటు అందరికి భోజన సదుపాయాలు చేసారు పాస్టర్ ఎం.మోహనరావు దంపతులు.



**లోకోక్తి**
వ్యక్తి సామార్థ్యానికే కాదు సంప్కారానికి కూడా 'అధికారం' ఒక పరీక్ష

### బిషప్ ఎం.ఎ.పాల్ ముఖ్య ప్రసంగీకులుగా

## 'డి కన్వెన్షన్ సెంటర్' లో ఎన్.సి.కె.ఎ.ఫెలోషిప్

4&5



## వేదాల్లో ఎవరికీ కనబడని యేసు వీళ్లకే కనబడ్డాడా! : పుట్టా సురేంద్రబాబు



అపొ.రంజిత్ ఓఫీర్




గుండాబత్తిని దేవదానం

రంజిత్ ఓఫీర్ రాసిన 'హైందవ క్రైస్తవం' పుస్తకాన్ని ఖురాను వెలుగులో జాగ్రత్తగా పరిశీలిస్తే...

1) ఓఫీర్ గారు పెద్ద భ్రమలోనే ఉన్నారనైనా అనాలి 2) కపట విశ్వాసి అనైనా అనాలి. రెంటిలో ఏదన్నది మీరో నేనో వెంటనే తేల్చకపోయినా, అతడు చెబుతున్నది నిజం కాదని, అబద్ధమని చెప్పితీరాలి. ఇది నిజమా? కాదా? అని పుట్టా సురేంద్ర తమ పుస్తకంలో ప్రశ్నించారు. అలా చాలా ప్రశ్నలే అడిగారాయన ఆ పుస్తకంలో. హిందూ గ్రంథాల్లో యేసు అంటూ దుర్బోధలు చేస్తున్నారని, మందిని మోసగిస్తూ పబ్బం గడుపుకుంటున్నారనీ మరి కొందర్ని గురించీ రాసారు. అందు గుండాబత్తిని దేవదానం, కణితి అబ్రహాం, పరవస్తు సూర్యనారాయణ రావ్

5

# పై పై హంగులు చూసి మోసపోవద్దు! కష్టనష్టాలుండవు, రోగాలుండవు అని చెప్పే బోధకుల యొద్దకు వెళ్లొద్దు!! : జోషన్న



**ల**క్షలు ఖర్చుపెట్టుతున్నా అన్ని లక్షలు ప్రజల దగ్గర నుంచి ఏదోరకంగా గుంజుకుంటున్నారు. దీని వలన ఆధ్యాత్మిక ఫలితము శూన్యం. ఈ దినాలలో బహిరంగ కూటాలు స్వార్ధపూరితంగానే జరుగుతున్నాయి. పై పై హంగులు చూచి మోసపోవద్దు. టి.వి.లలో మాట్లాడేవారు మా ఊరికి వస్తున్నారు అని మీ స్థానిక విలువలను ప్రక్కన పెట్టి అటువంటి బోధలకు వెళ్ళవద్దు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవచ్చుగాని, ఒక టి.వి. స్పీకరును కలుసుకోవడం చాలా కష్టంగా ఉంది. ప్రతి సేవకుడు శిలువను గూర్చిన సువార్తనే ప్రకటించాలి. దానికి భిన్నమైన ఏ బోధ అయినను అది భ్రమపరచే సాతానీయ బోధ. రక్షణానుభవం పొందిన తరువాత దేవుని కొరకు సజీవసాక్షులుగా జీవించాలి. మనము చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉంటె ప్రభువు నామము అవమానపరచబడుతుంది.

ఈ దినాలలో కొన్ని దుర్బోధలు వస్తున్నాయి. వారు బోధించేవి ఏమిటనగా మీ జీవితంలో అసలు కష్టాలు ఉండడానికి వీలులేదు. మా సంఘానికి రండి. మా సంఘానికి వస్తే మీకు డబ్బు ఎక్కువగా వస్తుంది అని ఏయో దుర్బోధలు చేస్తున్నారట. దేవుని వాక్యానికి విరోధముగా చెప్పబడిన ఏ సంఘానికి వెళ్ళవద్దు. మీరు మా దగ్గరకు వస్తే కష్టాలు ఉండవు, నష్టాలు ఉండవు, రోగాలు ఉండవు అని చెప్పే బోధకుల దగ్గరకు అసలు వెళ్ళవద్దు. అటువంటి సంఘాలకు వెళ్ళవద్దు. ఇది ఒక ఆధ్యాత్మిక తండ్రిగా నేను చెపుతున్నాను. దయచేసి ఈ మాటలను మీరు లోతుగా ఆలోచించండి. స్వార్థపూరితమైన మనస్సుకు దూరంగా ఉండండి.

**ప్రస్తుత తరములో పెద్దలుగా గుర్తించబడుతున్న జోషన్న ఎంతో వేదనతో వారి పుస్తకంలో వ్రాసిందాన్లో కొంత భాగమే మీరిక్కడ చదివారు. ఆ రచన ముగింపులో ఆయనిలా వ్రాసారు.. 'ఈ వ్యాసం ద్వారా మీలో ఎవరినైనా నేను గాయపరిస్తే నన్ను అర్థంచేసుకొనమని నేను మనవి చేస్తున్నాను'.**

**చదివారుగా! దీన్ని బట్టైనా బోధకులు తమ తీరు మార్చుకుంటారో లేదో వేచి చూడాల్సిందే!** – ఎడిటర్

# ఉన్నత విద్యావంతులే..! అయినా బైబిలు చదవని వైనం! ..అది కడువిడ్డూరం!!

## చాకిరేవు

-ఎడిటర్

**తె**లుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లోనున్న అనేక సంఘాల్లో సేవకుల కన్నా విశ్వాసులెందరో చదువరులై ఉంటారు. అందు ఉన్నత చదువరులూ ఉంటారన్నది నిర్వివాదం. అయినా వారు వారి కాపరి చెప్పిందాన్నే గుడ్డిగా నమ్ముతూ బైబిల్లో అలా ఉందోలేదోయని పరీక్షింపని వారిగానే ఉంటున్నారన్నది నిఖార్సైన నిజం. ఇది చాలా బాధాకరం. కాపర్ల మాయలోపడి చరస్థిరాస్తులు పోగొట్టుకొంటున్నారనీ వింటున్నాం. ఇది మరీ బాధాకరం.

లోకంలో ఎంతో ఉన్నత చదువులు చదివిన వారైనా, వారి పిల్లలైనా బైబిల్లోగల దైవోద్దేశాలను చదివి గ్రహింపనినాడు మోసపోక తప్పదు. అందుకే "మీరేమి వినుచున్నారో చూచుకొనుడి" అని యేసు హెచ్చరించారు. అలా చూచుకోనివారు ఆ వాక్యాన్ని తృణీకరించినవారే కాగలరన్నది నిర్ద్వంద్వం. పితరుల తరం నుంచీ అత్యధికులు ఆ విధంగా చూచుకోకపోవుటవల్ల దుర్బోధలు ప్రబలిపోయాయి. వాటిలోపడి కొట్టుకుపోయేవారందరూ వాటికి మరింత ప్రచారం కల్పించారు. క్రైస్తవుల్లో వ్యక్తారాధన, సంస్థలను పొగడే వారిని ఎక్కువగా తయారు చేసేందుకు ఆ ప్రచారాలు పనికొచ్చాయి. తద్వారా వ్యక్తులు, సంస్థలు కోట్లకు పడగలెత్తారు.. పడగెత్తాయి. క్రీస్తుకు మాత్రం శిష్యులను తయారు చేయలేకపోయారు. ఈ జాడ్యం నేటి తరం బోధకులు, వారి సంస్థల్లోను విస్తరిస్తూనే ఉంది. ఇదంతా సాతానుగాడి పన్నాగం. సేవకు ఇచ్చిందాన్ని "నాడు అపొస్తలులు పంచిరి – నేడున్న వీరు ఉంచిరి" అన్న పదాని బహున్యాయం చేస్తున్నారు నేటి బోధకులెందరో! దీనంతటికి కారణం – బైబిల్లోగల దేవుని మనసు ఏంటో చదివి గ్రహించకపోవుటే అంటున్నారు వాక్యాన్ని ప్రేమించేవారు. వాక్యాన్ని ప్రేమించుట అంటే దేవున్ని ప్రేమించుటే. దేవున్ని ప్రేమించే వారు సాతాను బోధకుల మాయలోపడరు. తమకున్న వాటిని దేవుని సేవకై వాడతారేగాని సాతాను బోధకుల (సేవకుల)కు చరస్థిరాస్తులుగా మారేందుకు ససేమిరా ఇష్టపడరు. ఎంత చదువు చదివినా.. వారి సేవకులు చెప్పిందాన్నే వారు గుడ్డిగా నమ్ముతూ, ఇతరులు చెప్పేబోధలో సత్యాసత్యాలేంటో ఎరుగుటకు కనీసం ప్రయత్నించకపోవడమేగాక, కనీసం వినుటకూ ఇష్టపడకపోవడం అన్నది మాత్రం కడు విడ్డూరం!

# మహిమోన్నతుడు

**(మొదటి పేజీ తరువాయి)** అట్టి బైబిలు ప్రభువును 'మహిమోన్నతుని'గా ఇస్తున్న సాక్ష్యాలు కోకొల్లలు. ఆయన కార్యాలను గూర్చి వ్రాయుటకు భూలోకమైన చాలదంటుంది బైబిలు. ఇది అక్షర సత్యమని ఎరుగని క్రైస్తవులుందురా? ఉండరు. కాబట్టి ఆయనను గూర్చి సంపూర్ణంగా 'బైబిలు ప్రకారం' ఎరుగుటకు ఇష్టపడువారే తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చగలరనే బైబిలుమాట నూటికి నూరుపాళ్ళూ అనుసరణీయమే. అలాంటివారికి మాత్రమే ఆయనను గూర్చి విశదమవుతుంది. ఆయన 'మహిమోన్నతత్వం' కనబడి రుజువు పర్చుకొంటుంది. 'ఆయనను గూర్చి చెప్పడం ప్రారంభించినప్పట్నుంచి లెక్కిస్తే ముగుయుటకు ఈ జీవితం చాలదేమోనని నాకు తోస్తుంది.' అలా ప్రకటించు వారికి తగు సహాయం ప్రభువు దయచేస్తూనే ఉన్నారు. మనవలన ఆయన మహిమ పర్చబడాలి. ఆ మహిమకంటే ఆయనే ఉన్నతుడని లేఖనాల ప్రకారం ఆయనే కనబర్చుకోగలరు. కావున 'ఎవరైనా ప్రభువును మహిమపరుస్తూతామేదో ఆయనకు కీర్తి తెస్తున్నాం అని భావించరాదు. అట్లు భావించు వారెవరైనా ఉంటే వారు ప్రభువును గూర్చి సమగ్రావగాహన లేనివారేనని మనం సుళువుగా తెలుసుకోవచ్చు.' ఒకవిధంగా యేసును గూర్చి ఆలోచిస్తే ఆయన సర్వలోకంలో 'మహిమో న్నతుని'గా అగుపిస్తారు. అదెట్లు? అన్న ప్రశ్నకు 'క్రీస్తుశకమే' జవాబు. ఆ విధంగా తన పేరును బట్టి చరిత్రను వ్రాయునట్లు చేసుకున్న విధానం 'మహిమోన్నతం'..అది చరిత్రకాధారం. ఆలోచించు వారెవరికైనా ఆశ్చర్యకరం. బైబిలు చరిత్రలో ఆధారాలు గల గ్రంథంగా గుర్తించబడింది. అట్టి బైబిలు ప్రభువును 'మహిమోన్నతుని'గా ఇస్తున్న సాక్ష్యాలు కోకొల్లలు. ఆయన కార్యాలను గూర్చి వ్రాయుటకు భూలోకమైన చాలదంటుంది బైబిలు. ఇది అక్షర సత్యమని ఎరుగని క్రైస్తవులుందురా? ఉండరు. కాబట్టి ఆయనను గూర్చి సంపూర్ణంగా 'బైబిలు ప్రకారం' ఎరుగుటకు ఇష్టపడువారే తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చగలరనే బైబిలుమాట నూటికి నూరుపాళ్ళూ అనుసరణీయమే. అలాంటివారికి మాత్రమే ఆయనను గూర్చి విశదమవుతుంది. ఆయన 'మహిమోన్నతత్వం' కనబడి రుజువు పర్చుకొంటుంది. 'ఆయనను గూర్చి చెప్పడం ప్రారంభించినప్పట్నుంచి లెక్కిస్తే ముగుయుటకు ఈ జీవితం చాలదేమోనని నాకు తోస్తుంది.' అలా ప్రకటించు వారికి తగు సహాయం ప్రభువు దయచేస్తూనే ఉన్నారు. మనవలన ఆయన మహిమ పర్చబడాలి. ఆ మహిమకంటే ఆయనే ఉన్నతుడని లేఖనాల ప్రకారం ఆయనే కనబర్చుకోగలరు. కావున 'ఎవరైనా ప్రభువును మహిమపరుస్తూతామేదో

ఆయనకు కీర్తి తెస్తున్నాం అని భావించరాదు. అట్లు భావించు వారెవరైనా ఉంటే వారు ప్రభువును గూర్చి సమగ్రావగాహన లేనివారేనని మనం సుళువుగా తెలుసుకోవచ్చు.' అందువల్ల లోకంలో ఆయనను ప్రకటిస్తూ ఘనులుగా పిలువబడువారు ఆ ఘనత తమదికాదని ప్రభువుదని తక్షణం తెలుసుకోవాలి. ఆ మహిమను ఘనతను ప్రభువుకే ఆపాదించాలి.

సువార్తను ప్రకటించు వారెవరైనా.. 'వారిని గూర్చి వారు' ప్రకటించుకుంటే వినేవారెవ్వరు? వారి కుటుంబస్థులే వారి మాటలను వింటారన్న నమ్మకం కూడా అనేకుల్లో ఉండదని చెప్పొచ్చు. కాబట్టి ప్రకటించువారెవరైనా నేటికి కొన్నివేల సంవత్సరాల క్రితం వ్రాయబడిన లేఖనాలను మనం ప్రకటిస్తున్నామని గుర్తెరగాలి. ఆ లేఖనాలు ఇప్పటికీ కొత్తగా అనిపిస్తూ మనసుల్ని శాసిస్తున్నాయని ఎరుగుట మరి ముఖ్యం. ఆనాడే వ్రాయబడ్డ జ్ఞానం వారికెవరు నేర్పారు? వారిచే ఎవరు వ్రాయించారు? ఆలోచించండి!



ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★
ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు
మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

ఒకప్పుడు లోకంలో గొప్ప జ్ఞానమనబడిన పుస్తకాలెన్నో తర్వాతి దినాల్లో వెలవెలబోవుట తెలిసిందే! నేడున్న శాస్త్రసాంకేతిక విజ్ఞానమటు వంటిది మరి. నేటి మానవ విజ్ఞానంలో ఒకనాడు గొప్ప గ్రంథాలుగా విలసిల్లినవెన్నో నేడు ప్రశ్నార్థకంగా మారుటా చూస్తున్నాం. కొట్టివేయ బడుటా చూస్తున్నాం. కాని బైబిలైతే నేటికీ తన ఉనికిని లోకానికి నిరూపిస్తూనే ఉందని గ్రహించ గలుగుతున్నాం. ఎందుకు బైబిలుకు అంతటి విశిష్టత అని అడిగితే అందున్న లేఖనాలు ఎన్నివేల సంవత్సరాల క్రిందటివైనా నేడున్న విజ్ఞానాన్ని అవి సవాలు చేసేవిగా కన్పించుటే అందుక్కారణం. నేడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనం తెలుసుకున్నవెన్నో ఆనాటిదినాల్లోనే ప్రభువు తనవారితో అలవోకగా మాట్లాడినట్లు మనం బైబిలు నందు కొత్త నిబంధనలో చూడగలం. ఆలాగుననే బైబిలు మొదటి భాగమైన పాత నిబంధనలలోనూ చూడగలం. మచ్చుకు కొన్ని చూద్దాం....

చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాదని, సూర్యుని వెలుతురు గ్రహించి దానిని భూమిపైకి వెన్నెలలా పంపు అద్దంలాంటి వాడని శాస్త్రం ప్రకటించింది. దాన్ని బట్టి సూర్యుడు ప్రకాశించకపోతే చంద్రుని పని సరి అని తెలుసుకున్నాం.. రాత్రివేళ ప్రకాశంలేని చంద్రుని ఊహించండి! అంతా చీకటే కదా. ఈ విషయమై ప్రభువు ఏమంటున్నారో చూస్తే ఆశ్చర్యమే కలగాలి. ఎందుకంటే ప్రభువు అలా అని నేటికి వేలాది సంవత్సరాలు గడిచాయి. ప్రభువేమన్నారో చూద్దాం...

**చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతి ఇయ్యడు.** ★

ఆశ్చర్యం! ముమ్మాటికిని పైమాట ఆశ్చర్యకారణమే సుమా! 'ప్రభువైన యేసుక్రీస్తు తానే సృష్టికర్తనని పై లేఖనం ద్వారా చెప్పకనే చెప్పారని గ్రహించాలి. సృష్టించినవారే తాము సృష్టించిన వాటిని గూర్చి చెప్పగలరు. ఇతరులు చెప్పలేరు.' కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును సృష్టికర్తయని మనం భావించుట ముమ్మాటికి ఆశీర్వాదకరమే. ఇంకొకమాట చూద్దాం....

**నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగాగాని, నలుపుగాగాని చేయలేవు.** ★

నిజమే కదా! మానవవిజ్ఞానం ఎన్ని రకాల ఔషధాలు కనిపెట్టినా మన వెంట్రుకలను 'శాశ్వతంగా' నలుపుగాని తెలుపుగాని చేయలేకున్నాయి. ఎన్నో కనిపెట్టిన మనం ఈ మాత్రం కనిపెట్టలేమా అన్పించవచ్చు. కనిపెడతాం అనుమాట క్రైస్తవులు నమ్ముటకు ఆస్కారం లేదు. ఎందుకంటే మనం చేయలేమని ప్రభువు చెప్పారు కాబట్టి. ఆశ్చర్యకర విషయాలతో కూడిన శాస్త్రపరిజ్ఞానం నేడు ఎంత అభివృద్ధి చెందినా ఈ విషయంలో మాత్రం ఏమీచేయలేక చేతులెత్తేసినట్లు చూస్తున్నాం. ఇది కాదనలేని నిజం. శాశ్వతంగా వెంట్రుకలను తెలుపు, నలుపులోకి మార్చలేకున్నాం. ఎందుకంటే అలా మనం మార్చలేమన్న మాటలు ప్రభువు పలికారు కాబట్టి క్రైస్తవులకంత నమ్మకం. కాబట్టే సృష్టితోబాటు మానవుల్ని కూడా సృజించినవానిగా ఆయనను మనం నమ్ముతున్నాం. శరీరాన్ని చేసిన వానికేగా శరీరతత్వాన్ని గూర్చి తెలిసేదనే వాదననుబట్టి మానవుల్ని సృష్టించిన సృష్టికర్తగా ప్రభువైన యేసుక్రీస్తును ఘనపర్చుట మనకాశీర్వాదకారణం. ఎందుకంటే ఆయన మాటలు శాశ్వతమని ఆయనే స్వసాక్ష్యమిచ్చుకున్నారు.

**ఆకాశమును భూమియు గతించునుగాని నామాటలు ఏమాత్రమును గతింపవు** ★

మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మహిమకరంగా వర్ణించుటకు మనం ఏపాటివారం. ఆయన కృప లేనిదే మనమేమి చేయలేం. బైబిలునందు ఆయన ఎన్ని మహిమలు కనబర్చారో తెలియనివారంగాము. మనం ఆయనగూర్చి చేసిందేమైనా ఉందంటే అది ఆయన మనకోసం చేసిందాంట్లో అణువంతమాత్రమేనని గ్రహించుకుందాం అది మనకు మేలు!

ఆయన తన మహిమను మరెవరికిని ఇచ్చువారుకారు. మహిమా, ఘనతా ప్రభావములు ఆయనకే చెల్లును. మనం నిమిత్తమాత్రులం. ఆయనను గూర్చి లోకాన ప్రకటించుటకు ఆయనచే ఆజ్ఞను పొందిన వారం మాత్రమే. ఆయన జతపనివారం. అనేకులకు పరిచారకులం.

**నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.** ★

ప్రభువుకోసం అది చేస్తున్నాం ఇదిచేస్తున్నాం మనంత గొప్పవారెవరూ లేరు అనుకుంటున్నారేమో! ఆయన తనకు మహిమ రావాలని మనచేత ఆ కార్యాలు చేయిస్తున్నారని గ్రహించుకుందాం. మనకే ఆ మహిమ అనుకుంటే అది అహంభావమే అవుతుంది సుమా! అటు వంటివారు ప్రభువుచే మొత్తబడతారని లేఖనం స్పష్టంగా చెప్తుంది. జాగ్రత్తపడండి. మనం ప్రభువు పరిచర్యలో ఆయనచే వాడబడే సాధనాలమని గుర్తించుకుందాం. 'మహిమోన్నతుడైన' ప్రభువుకే మహిమ వచ్చేట్లు మన జీవితాలను మలచుకొంటూ సాగాలి. ప్రభువైన యేసుక్రీస్తు మనకటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు... ఉంటారు.

**దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి. గనుక 'మనద్వారా' దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి.** ★

అన్నీ ఆయనవలనే మనలో జరుగుచున్నాయి కాబట్టి వాటితో మనం ఆయన కోసం చేసిందెంత? ఆయన మనయందు నిశ్చయం చేసినంతైనా మనం మన బ్రతుకుకాలంలో చేసి ముగించి ఆశీర్వదింపబడాలి. దేవుడు మనకట్టి సహాయం దయచేస్తూనే ఉన్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# మారాల్సిందే

దేవుని తెలిపే బోధైనా, బతుకైనా తేడాగా అన్పిస్తే.. మారాల్సిందే. అందుకు మేలుకరమనిపించే వాటిని వెదకాల్సిందే. వెదకితే దొరుకుతుందన్నది యేసు మాట. అలా దొరికినదాన్ని చేపట్టాల్సిందే. లేకుంటే.. బ్రతుకు రాను రాను భ్రష్టత్వంలోకి దిగజారుతుంది. అప్పుడేడిస్తే ప్రయోజనం శూన్యం అన్నది పెద్దల హితవు. ప్రతి దినం తన సాక్ష్యాన్ని లోకాన బలపరచుకోవాలన్న వారు ఎల్లప్పుడు వెదకేది మేలుకరమైన వాటినే. అట్టివారి జీవన విధానం ఆదర్శప్రాయంగా లోకానికి కనబడుతోంది. ఈ మధ్యకాలంలో క్రైస్తవ బోధకుల్లో చిత్ర విచిత్రాలు విశ్వాసులకు తెలుస్తున్నాయి. జీవన విధానంలో భార్యతో గొడవలు.. విడిపోవడాలు. అందుకు బైబిల్లో ఓ వాక్యాన్ని అడ్డం పెట్టుకోడానికి ప్రయత్నించడం. ఆ వాక్యం అలాంటి భావాన్నివ్వకపోయినా దాన్ని తమ భ్రష్టత్వానికి తగ్గట్లు వివరించేసుకోవడం ఎక్కువైపోతుంది. సత్యమేంటో వారు ఎరుగరు. ఆ అవసరం, అందకు తగ్గ జ్ఞానం వారికుండదు. అలాగే మరికొన్ని తప్పులనూ చేస్తూ అవి తప్పులు కావన్నట్లు మరికొన్ని బైబిలు వాక్యాలను వల్లెవేయడం పరిపాటిగా చేసుకొంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో విశ్వాసులే వారి భ్రష్టత్వాన్ని గురించి, వాక్య వక్రీకరణల గురించి చర్చించుకొంటున్నారు. బైబిల్లోగల ఏ వాక్యమూ వారు చేస్తున్న తప్పులకు వత్తాసుపలుకవన్నది గమనార్హం. కాని, ఆ యా సేవకుల మాటే మా బతుకులకు శిరోధ్యార్యం అన్నట్లు భావించే మంద ఉండుట అట్టి సేవకులకు బలం. వారికి దేవుని వాక్యం యెడల భయభక్తుల్లేవన్నది వాని ప్రవర్తనలను బట్టి ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. ఇది చదివిన తర్వాత అలాంటి బోధకులుంటారా? అని మికన్పిస్తే.. రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకుండా చదవండి. ఫోటోలతో సహా అలాంటి భ్రష్టబోధకులను పాఠకులకు పట్టి అప్పగిస్తాం. ఇప్పటికే ఎందర్నో పాఠకులకు బహిరంగపర్చాం. దేవుని వాక్యాన్ని తమ చెడ్డ కార్యాలకు తగినట్లు ఎవరు వక్రీకరించుకున్నా విడువము. అంతకు ముందే అలాంటివారు 'మారాల్సిందే' అని మరోసారి తెలుపుతున్నాం. సరిచేసుకొనుటే క్రైస్తవం. అది దేవుని దృష్టికి అనుకూలమైనదని హితవుపలికే వారి శాతం రోజురోజుకి ఎక్కువౌతున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ...

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం



బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు

మనిషి జీవితంలో ప్రతీ క్షణం, ప్రతీ అణువు తిరిగిరానివే. జీవితంలో కాలానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అలాగే మనిషి శరీరంలో ఉన్న ప్రతి కణముకు అంతే ప్రాముఖ్యత ఉంది. కాలాన్ని ఎలాగైతే వెనుకకు తీసుకురాలేమో మనిషి శరీరం కోల్పోయిన ప్రతీ కణాన్ని వెనుకకు తీసుకురాలేరు. అవయవాలనైతే అమర్చగలరు. మనిషి శరీరంలో రోజుకు కొన్ని కోట్ల కణాలు జన్మిస్తూ మరణిస్తున్నాయి. వీటిని ఎలా తీసుకువస్తారు? మన శరీరంలో రోజుకు ఇన్ని వేల కణాలకు జరామరణాలు సంభవిస్తున్నాయని మనకే తెలియదు! పరిశోధకులు తెలిపితే తెలుసుకుంటున్నాం. మనుష్యులకు విజ్ఞానం పెరుగుతున్న కొలదీ శరీరంపై పరిశోధనలు జరిగిస్తూనే ఉన్నారు. వారు తమ పరిశోధనల్లో శరీరంపై పూర్తిగా ఓ ధృవీకరణకు రాకపోవుటను బట్టి చూస్తుంటే మనిషి శరీరం ఎంత అద్భుతమైనదో ఇట్టే తెలుస్తుంది.

**'దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను' ★**

ఇప్పటికే కాదుగాని మరెప్పటికీ మనిషి శరీరాన్ని గూర్చి ఎవరూ పూర్తిగా ఓ ధృవీకరణకు రాలేరని బైబిలు భాష్యం చెబుతుంది. ఎందుకంటే మానవ శరీర నిర్మాణం దేవుడు చేసిన గొప్ప కార్యం. అంతేకాకుండా మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇలా ప్రతి విషయమూ ఓ అద్భుతమే. అందులో గతించిన దేన్నీ తిరిగి తీసుకురాలేము. యవ్వనాన్ని జీవించినంతకాలం అనుభవించాలని ఎందరో ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందులో సఫలీకృతులు కాలేకున్నారు. అలా ప్రయత్నించుటకు వారి స్వార్థబుద్ధియే కారణమని భావించొచ్చు. అందుకు అట్టివారు డబ్బును ఆధారం చేసుకొని ఎన్నో పరిశోధనలు చేయించారేగాని విజయం సాధించలేకపోయారు. ఎవరైనా చివరకు మరణిస్తారే గాని జీవితంలో వెనుకకు మరలిపోవుట అసాధ్యం. అది తెలియక ప్రయత్నించినవారెందరో వారి యవ్వనాన్ని తిరిగి పొందలేకపోయారు. దేవుడు అందరికీ సమానంగా ఇచ్చినది మనిషి జీవనం. అందరికీ ఒకేలా ఉంటుంది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇవన్నీ ప్రతి మనిషి జీవితంలో జరుగుతున్నాయి. దానిని అనుభవించక శాశ్వత కాలం యవ్వనాన్ని అనుభవించాలన్న కోరిక దురాలోచనతో కూడిన దుష్క్రియే సుమా!

**'మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును అయినను వాటివైభవము ఆయాసమే దు:ఖమే' ★**

సుఖదు:ఖాలను అనుభవించాలని మనిషి శరీరంలో వాటిని దేవుడు పెడితే, దానిని అదిగమించాలని చేస్తున్న ప్రయత్నాలు తుదకు వారికే వ్యసనమవుట ఖాయం. అలా వృధాచేసే కాలాన్ని దేవుని ఎరుగుటకు, దేవునిలో ఎదుగుటకు ఉపయోగించకపోవుట ఎంతో బాధాకరం. దేవుని తెలుసుకోకుండా జీవితాన్ని ముగించుకొనుట మానవ జన్మకు సార్థకతను చేకూర్చదన్న ఆధ్యాత్మికుల మాటలు వినదగినవే! దేవునిలో ఉండి ఆయన క్రియలను అర్థంచేసుకోని అనేకులు సృష్టికి భిన్నంగా ప్రవర్తిస్తుంటారు. విజ్ఞాన ప్రపంచంలో మనిషి అభివృద్ధి చెందుతున్నాడని అనుకుంటున్నారే గాని దేవుని జ్ఞానంతో సరిపోలిస్తే అజ్ఞానులుగా కనబడతారని ఎరుగకున్నారు. దాన్ని ఎరిగేవారే దేవునికి చేరువౌతారన్నది దేవుని లేఖనం. యేసుక్రీస్తు జీవించిన కాలంలో శాస్త్రులు, పరిశయ్యులు, యాజకులు అలా అనేకులు ఉన్నారు. ఎందరున్నను ఇప్పటికీ క్రైస్తవులమైన మనం నోరార ఉచ్ఛరించే పేరు యేసుక్రీస్తే గాని మరేఒక్కరి పేరు కూడా ఉచ్ఛరించం. యేసుక్రీస్తు దేవుని జ్ఞానాన్ని, ప్రేమను, దేవుని ఉన్నతత్వాన్ని ప్రకటించారే గాని మనుష్యుల విజ్ఞానంలో ఎదిగి దానికోసం తన జీవితాన్ని అర్పించలేదన్నది గమనార్హం. ఇప్పుడు చెప్పండి! యేసుక్రీస్తు గొప్పవారా? ప్రభువుతో పాటు సమకాలీనులై ఉన్నవారు గొప్పవారా? క్రీస్తును మాదిరిగా తీసుకుంటున్న ఇప్పటి క్రైస్తవుల జీవితాలు అలా లేవేందుకు? యేసుక్రీస్తు వలే క్రైస్తవులు కూడా వారి భావితరాలకు మాదిరిగా ఉండాలి కదా. ఉంటున్నారా? అంటే అత్యధికశాతం లేరనే చెప్పాలి. దేవునిలో ఎదగాలని వారిని తన మార్గంలోకి తీసుకువస్తే వారు మాత్రం లోకంలో ఎదుగుటకు ఉత్సుకత చూపుట, వెంపర్లాడుట ఎంత విడ్డూరం. దేవుడు చూస్తూ ఊరుకోరు సుమా! లెక్క అడిగే సమయం ఆయన చేతిలోనే ఉంది. అది గ్రహించి దేవునిలో ఎదుగుటకు వేగిరపడాలి. లేకుంటే ముగింపు జీవితం అతి భయంకరంగా ఉంటుంది. ప్రారంభంలో ఎంత బాగున్నా ముగింపులో పాడైపోతే అది వారి జీవిత గమనాన్నే మార్చి తదుపరి జీవనాన్నే హరిస్తుంది. అందువల్ల ముగింపులో కూడా బాగుండాలంటే అది దేవుని మార్గంలోనే సాధ్యం. గమనిస్తారు కదూ..!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?!:**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 ఏప్రిల్ 2016

# చిక్కిపోయిన ఆవులు – పీలవెన్నులు

ఐగుప్తు దేశపు రాజైన ఫరో కన్న కల అతన్ని కలవరపెట్టింది. ఇది దేవుడైన యెహోవా యొద్ద నుండి వచ్చిందని అతనికి తెలియదు. ఆ కల యొక్క అర్థం కూడా అతనికి తెలియదు. రానున్న దినాల్లో తన దేశము మీదికి రానున్న కఠినమైన కరవు గురించి ఊహించి ఉండదు. దేవునియొక్క జ్ఞానాత్మ ఫరోకు లేదు కనుక దేశముయొక్క విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో అతనికి తెలియదు. ఈ పరిస్థితులన్నిటిని ఎదుర్కోవాలి. దాని కొరకు అవసరమైన ప్రణాళిక రచన కావాలి. ఈ ప్రత్యేకమైన పని కొరకు దేవుడు యోసేపును ఎంచుకున్నాడు. దేవుడిచ్చిన ఆత్మజ్ఞానంతో యోసేపు దేశప్రజలను కాపాడగలిగాడు. దేవుని బిడ్డలకు ముందుచూపు, సిద్ధపాటు అవసరమని చెప్పడమే ఈ వర్తమానము యొక్క ఉద్దేశము. అందుకొరకు మనము అన్ని విషయాల్లో దేవుని సహాయ కోరుదూ ఉండాలి.


**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

అప్పుడు చూపునకు వికారమైన చిక్కిపోయిన ఆ ఆవులు చూపునకు అందమై బలిసిన ఆవులను తినివేయుచుండెను. అప్పుడు నిండైన పుష్టిగల ఆ యేడు వెన్నులను ఆ పీలవెన్నులు మ్రింగివేసెను. అంతలో ఫరో మేలుకొని అది కల అని గ్రహించెను.

- ఆది.కా. 41:4,7

ఫరో తన కలలో ఈ విచిత్రమైన దృశ్యాన్ని చూసి కలత చెందాడు. ఇది అతనికి ఏమీ అర్థం కాలేదు. ఎవ్వరూ కూడా ఆ కలయొక్క అర్థాన్ని చెప్పలేకపోయారు. చివరికి పానదాయకుల అధిపతి యోసేపును ఫరో దగ్గరకి తీసికొని వస్తాడు. యోసేపు ఆ కల భావాన్ని చక్కగా వివరిస్తున్నాడు. బలిసిన అందమైన ఏడు ఆవులను బక్కచిక్కిన ఆవులు తినివేయుచుండెను. పుష్టిగల వెన్నులను పీల వెన్నులు మ్రింగివేయుచుండెను. అంటే రానున్న రోజుల్లో ఈ దేశంమీదికి గొప్ప కరవు రాబోతుందని ఆ కరవు ఏడు సంవత్సరాలు ఉంటుందని చెప్పాడు. ఇప్పుడు మనకు సర్వసమృద్ధి ఉంది కాని రానున్న కరవును ఎదుర్కోవాలి. అందుకుగాను ఇప్పటినుండే ధ్యామంతటిని పోగుచేసి భద్రపరుస్తూ ఉండాలని సలహా ఇచ్చాడు. కల భావాన్ని యోసేపు ఎంత అద్భుతంగా వివరిస్తున్నాడో గదా! యోసేపుకు జ్ఞానవరం మరియు ప్రత్యక్షపరచు వరాలున్నవి. ఇతనివంటి జ్ఞానం కలిగిన వ్యక్తి ఇంకెవరూ లేరని తెలిసికొని ఫరో యోసేపును ఆ దేశమంతటి మీదికి అధికారిగా నియమిస్తారు.

ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా అని యనెను. - ఆది.కాం. 41:38

రానున్న ఏడు సంవత్సరాల కరవు కాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండునట్లు యోసేపు ఒక చక్కని ప్రణాళికను రూపొందిస్తున్నాడు. రాబోయే క్లిష్టపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సముద్రపు ఇసుకంత విస్తారముగా ధాన్యాన్ని పోగుచేశాడు. కొలుచుట అసాధ్యమాయెను గనుక కొలుచుట మానివేసెను.

యోసేపు సముద్రపు ఇసుకవలె అతి విస్తారముగా ధాన్యము పోగుచేసెను. కొలుచుట అసాధ్యమాయెను గనుక కొలుచుట మానివేసెను - ఆది.కాం.41:49.

ఈ మాటలు నాకు చాలా ఇష్టమైనవి కనుక ప్రార్థనలో వీటిని ఎత్తిపడతాను. దేవా, కొలుచుటకు యోసేపునకు అసాధ్యమైంది గనుక కొలుచుట మానివేసాడు. అంత విస్తారంగా మా పరిచర్యను దీవించుమని ప్రార్థిస్తాను. యోసేపు దేవుని ఆత్మ కలిగినవాడు, దేవుని జ్ఞానము కలిగినవాడు కాబట్టి దేశ ప్రజలకోసం ఆహార ధాన్యాన్ని ఏడు సంవత్సరాల కరవు కాలానికి సరిపడునంతకంటె ఎక్కువ ధాన్యాన్ని సిద్ధం చేసి ఉంచాడు.

ఈ వాక్యభాగమును మన ఆత్మీయ జీవితాలకు ఎలా వర్తించుకోవాలి? ఆత్మీయ జీవితంలో ఇప్పుడు మనము పుష్టిగాను బలంగాను ఉన్నాము. అయితే రాబోయే దినాల్లో కఠినమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. దానికొరకైన సిద్ధపాటు ఇప్పుడే కలిగియుండాలని నేను గ్రహించాను. నాకు అన్నీ ఉన్నాయి. నాకు ఇంకేమీ తక్కువ లేదు. నేను బాగానే ఉన్నాను అని విశ్వాసి అనుకోవద్దు. రానున్న ప్రతికూల పరిస్థితులకు సిద్ధపడి ఉండాలి. మెలకువగా ఉండి ప్రార్థన చేయమన్నాడు యేసు. అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటె సాతానుడు గర్జించు సింహంవలె ఎవరిని మ్రింగుదానా అని తిరుగుచున్నాడు. నిన్ను అనారోగ్యపాలు చేయడానికి, నీ జీవితాన్ని చిందరవందర చేయడానికి, నీకున్న దైవాశీర్వాదాలన్నీ దొంగిలించడానికి, నీకున్న సమాధానాన్ని అపహరించడానికి, నిన్ను భక్షించి నిన్ను తొట్రిల్ల చేయడానికి సాతానుడు పన్నాగాలు పన్నుతూ ఉంటాడు.

సాతాను యొక్క తంత్రములను మనము ఎరిగినవారమై యుండాలి. విశ్వాసి ఎప్పుడూ తన విషయంలోను తన కుటుంబ విషయంలోను తన కుటుంబ విషయంలోనూ జాగ్రత్తపడుతూ ఉండాలి. సాతానుడు ఎప్పుడైనను దాడి చేయవచ్చు. వాడు ప్రయోగించే అగ్ని బాణములను మనము ఆర్పివేయాలి.

మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. - ఎఫెసీ. 6:11

ప్రార్థిస్తే మనము శోధనలో పడము. శోధనలో పడిపోయిన తరువాత లబోదిబోమని మొత్తుకోవటం కాదు. శోధనలో పడకుండా ఉండాలంటే మనం ప్రార్థిన చేయాలని ప్రభువు బోధించాడు.

మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి. - మత్తయి 26:41

యోసేపు దేవుని ఆత్మ కలిగినవాడు కనుక రానున్న కీడును చూసి సిద్ధపడుతున్నాడు. ఇసుకంత విస్తారంగా ధాన్యాన్ని సమకూర్చాడు. అంటే ఇతరులకు కూడా సరఫరా చేయగలిగినంత విస్తారంగా ధాన్యాన్ని కూర్చాడు. నీ దైనందిన జీవితంలో సరైన ప్రణాళిక ఉండాలి. జీవితమును అంత తేలిగ్గా తీసికోవద్దు. దానిని నిర్లక్ష్యం చెయ్యొద్దు. దేవుడిచ్చిన ఈ చిన్న జీవితంను ప్రభుకొరకు వాడాలి. ప్రభువును మహిమపర్చాలి.

సాతానుని నీ కాళ్ళక్రింద అణచివేయాలి. చీకటి శక్తులన్నిటిమీద నీకు విజయం రావాలంటే ప్రణాళికాబద్ధమైన జీవితము, సమర్పణతో కూడిన జీవితము అవసరము. నిజానికి బలిసిన ఆవులు బక్కచిక్కిన ఆవులను తినివేయాలి. పుష్టిగా ఉన్న వెన్నులు పీలవెన్నులను మ్రింగివేయాలి. కాని ఇక్కడ వ్యతిరేకంగా జరుగుతున్నది. జీవితంలో పరిస్థితులు తారుమారౌతాయి. ఆకస్మిక ఘటనలు చోటు చేసికుంటాయి. నీ ఆరోగ్యము ఎప్పుడు క్షీణించిపోతుందో నీకు తెలియదు. నీ కుటుంబంలో అసమాధానము ఎప్పుడు వచ్చి పైబడుతుందో నీకు తెలియదు. సాతానుడు నీపై ఎప్పుడు విజృంభిస్తాడో తెలియదు. నీవు ఎల్లవేళలా సిద్ధపాటు కలిగియుండాలంటే ఏమి చేయాలి? నీ సిద్ధపాటు ఎలా ఉండాలి?

నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును - యెహాను 15:4

యేసు ప్రభువులో నిలిచియున్నప్పుడు నీవు ఫలిస్తావు. ఆయనలో ఐక్యమైనప్పుడు నీకు రాబోయే కష్టకాలాన్ని తట్టుకునే సిద్ధపాటు కలుగుతుంది. యౌవనకాలంలోనే సృష్టికర్తను జ్ఞాపకం చేసికొని ఆయనను నమ్ముకోవాలి. చాలామంది యౌవనస్థులు ఇప్పుడు మాకు దేవుడు అవసరము లేదంటారు. ఇప్పుడు నీకు అవసరంలేని దేవుడు నీ ముసలితనమందు తప్పక అవసరమౌతాడు. అప్పుడు నీవు ఏమీ చేయలేవు.

దుర్దినములు రాకముందే - ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే,.... నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.

- ప్రసంగి 12:1,2.

కష్టకాలము, క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు మంచి సిద్ధపాటు అవసరము. ఆ సిద్ధపాటు ఒక్క రోజులో వచ్చేది కాదు. క్రమశిక్షణతో కూడిన జీవితం అవసరం. ప్రతి దినం ఉదయమే లేచి దేవుని వాక్యాన్ని చదివి, ధ్యానించి భక్తిశ్రద్ధలతో ఆ వాక్యాన్ని అనుసరించాలి. ఎల్లప్పుడు దేవునితో బంధాన్ని కలిగి ఉండాలి. అప్పుడు నీలో దైవశక్తి ప్రవహిస్తుంది. నా ఆత్మ మీమీద నిలుచుచున్నది. కనుక మీరు భయపడవద్దని ప్రభువు సెలవిచ్చాడు. అసాధ్యమైన కార్యాలన్నీ దేవుడు సుసాధ్యము చేస్తాడు. ఐగుప్తులో వచ్చిన కరవును యోసేపు మంచి సిద్ధపాటుతో ఎదుర్కొన్నాడు. సోమరితనము సిద్ధపాటుకు భంగము కలుగజేస్తుంది. దరిద్రత, అనారోగ్యము, ఆకస్మిక సంఘటనలు జరిగినప్పుడు నీవు క్రుంగిపోతావు. ఆ పరిస్థితులను తట్టుకునే శక్తిలేక నీవు పడిపోతావు. కాబట్టి సిద్ధపాటు దేవుని బిడ్డలకు చాలా అవసరము. దినదినము వాక్యమును చదివి ధ్యానించి దేవున్ని హత్తుకొని ఉన్నప్పుడు వీటన్నిటిపై దేవుడు నీకు జయమిస్తాడు.

నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి. - రోమా 12:12

శ్రమ వచ్చినప్పుడు దేవుని బిడ్డలు క్రుంగిపోవద్దు. దేవునియందు నిరీక్షణ ఉంచి విశ్వాసంతో ముందుకు సాగిపోవాలి. ఈరోజు నీవు నీ పరిస్థితులనుబట్టి క్రుంగిపోతున్నావేమో. కలవరపడకు, యేసులో నీకు సమృద్ధియైన నిరీక్షణ ఉంది. శ్రమలో ఓర్పు, ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి.

మెలకువగా ఉండుడి, విశ్వాసమందు నిలకడగా ఉండుడి, పౌరుషముగలవారై యుండుడి, బలవంతులై యుండుడి. - 1కొరింథీ.16:13.

నీవు ఏ పని చేసినా మెలకువగా ఉండాలి. మెలకువ లేకపోతే మన శ్రమంతా మ్రింగివేయబడుతుంది. తెలివి లేకుండా చేసిన ఒక్క పని వ్యవస్థనంతా పాడుచేస్తుంది. నీవు ఇంతవరకు దేవుని సేవను అద్భుతంగా చేసి ఉండవచ్చు. కాని కొద్దిపాటి బుద్ధిహీనత నీ సేవనంతటిని నాశనం చేస్తుంది. ప్రజలకు నీవు చేసిన మంచి పనులేవీ గుర్తుకు రావు. చేసిన ఆ చెడ్డపనే గుర్తుకు వస్తుంది.

ఈ దినంలో నీవు ఎదుర్కొనబోవు వాటి విషయంలో సరియైన సిద్ధపాటు అవసరము. సహాయముకొరకు ప్రభువును అడిగి పొందాలి. బక్కచిక్కిన ఆవులను పీలవెన్నులను నీ జీవితంనుండి తొలగించుమని ప్రార్థించాలి. ప్రతిదినం ప్రభువుతో నూతన సంబంధం కలిగియుండాలి. క్రీస్తులో నిలిచి యుండుటద్వారానే దేవునితో తాజా సంబంధం ఏర్పడుతుంది. అశ్రద్ధ, మెలకువ లేని తనంతో ఉంటే నీ పని అంతటిని సాతానుడు క్షణంలో నాశనం చేస్తాడు. నిన్ను నిస్సహాయునిగా చేస్తాడు. కాబట్టి అపవాదికి ఏ విషయంలోనూ చోటియ్యొద్దు.

నీ జీవితంలో చిక్కిపోయిన ఆవులు, పీలవెన్నులు వచ్చినప్పుడు ఏ మాత్రం భయపడవలసిన పనిలేదు. యోసేపునకు జ్ఞానమిచ్చిన దేవుడు నీకు కూడా ఇస్తాడు. అప్పుడు ఆ పరిస్థితికొరకు నీవు సిద్ధపడతావు. ఇట్టి స్థితిలో నీవు దేవునిపై ఆధారపడినప్పుడు ఆయన తప్పక నిన్ను నడిపించి నీకు జయమిస్తాడు. అట్టికృప దేవుడు మీకు దయచేయును గాక. దేవుడు మిమ్ములను సమృద్ధిగా దీవించును గాక. ఆమెన్!

---

## భీమిలి లో అంబేద్కర్ జయంతి
## క్రిస్టియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే
# ఫిలిప్ కు సన్మానం!


అడ్వకేట్ కెయస్ఎం సుధాకర్


క్రైస్తవ నాయకులు బెన్‌హర్

(మొదటి పేజీ తరువాయి) స్థానిక ఎయంజి అధినేత దేవదానం ఆతిథ్యంతోబాటు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం ఆద్యంతం స్థానిక బాప్టిస్ట్ సంఘ నాయకులు మరియు అడ్వకేట్ అయిన కెయస్ఎం సుధాకర్ ఆధ్వర్యంలో సాగింది. విశాఖ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంఎల్ఏ ఫిలిప్ ను సన్మానించిన వారిలో సెయింట్ లూక్స్ విద్యా సంస్థల డైరెక్టర్ ప్రీతంలూక్, శ్రీమతి విజయలూక్ కాలేజి ఆఫ్ నర్సింగ్ డైరెక్టర్ వై.ప్రసాద్‌మౌళి, వైయంసిఏ నాయకులు బెన్‌హర్ తదితరులున్నారు. చిన్న పిల్లలందరూ ఎంఎల్ఏ ఫిలిప్‌ను సన్మానించి, ఆయనతో ఫొటో దిగాలని కోరగా ఆయన వారితో మమేకమై పాటనూపాడారు. వారిని దీవించారు.



ఎంఎల్ఏ ఫిలిప్ ను సన్మానిస్తున్న నర్సింగ్ విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రీతం లూక్, ప్రసాద్ మౌళి

ఎంఎల్ఏ ఫిలిప్ మాట్లాడుతూ క్రైస్తవులకు అన్ని విధాలా సహకారమందిస్తానన్నారు. ప్రతి జిల్లాలో బరియల్ గ్రౌండ్స్ కు స్థలం కేటాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఏమేమి పొందాలనుకొంటున్నారో ఆ సంగతులను, జిల్లాల్లోగల ఇతర సమస్యలను తనకు వివరంగా అందిస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ముఖ్యమంత్రి క్రైస్తవులకు అన్ని విధాలా సహకరించే సానుకూల ధోరణిలోనే ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలోలా జరగకుండా ఈ సారైనా నామినేటెడ్ ఎంఎల్ఏ ఫిలిప్ క్రైస్తవుల ఆశను తీరుస్తారన్న నమ్మకాన్ని పాల్గొన్నవారు వ్యక్తం చేసారు.

---

విశాఖపట్నం

# 'డి కన్వెన్షన్ సెంటర్' లో ఎన్.సి.కె.ఎ.ఫెలోషిప్


వాక్యమందిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్

స్థానిక 'గమ్ ఆడిటోరియం' నేడు 'డి కన్వెన్షన్ సెంటర్'గా మారింది. దివంగత క్రైస్తవ నాయకులు కె.డేవిడ్ రాజు కుటుంబీకులు మరియు డా.కె.ఎ.పాల్‌ల ఆధ్వర్యంలోనే సెంటర్ నిర్వహించబడుతోందని తెలుస్తోంది.


పాస్టర్.ఎం.మోహనరావు


రెవ.వరప్రసాద్

బిషప్ ఎం.ఎ.పాల్ ముఖ్య ప్రసంగీకులుగా పాస్టర్స్ ఫెలోషిప్ జరిగింది. ఎపి స్టేట్ మైనార్టీస్ మరియు ఫైనాన్స్ కార్పొరేషన్స్‌కు డైరెక్టరు / డిస్ట్రిక్ట్ మేనేజరు అయిన పి.ఎస్ ప్రభాకరరావు నాటి ఫెలోషిప్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వం


డా.డేవిడ్ రాజు తనయులు సొలొమోన్ రాజు, మేత్యూ సామ్యూల్ లతో రెవ.సుధాకర్ పాల్



ద్వారా క్రైస్తవులకు లబ్ధి చేకూర్చే అనేక స్కీములను గురించి వివరించారు.

కార్యక్రమ ఏర్పాట్లను బిషప్ ఎం.ఎ.పాల్ చిన్న కుమారుడైన రెవ.డా.సుధాకర్ పాల్ పర్యవేక్షించారు. డా.కె.డేవిడ్‌రాజు తనయులు సొలొమోన్‌రాజు, మేత్యూ సామ్యూల్ లు కార్యక్రమంలో పాల్గొనుటే గాక సేవకులందరిచే ప్రార్థన చేయించుకున్నారు. 'డి కన్వెన్షన్ సెంటర్' ను క్రైస్తవులందరు ఉపయోగించుకోవాలని తమ వంతు సహకారం తామందిస్తామనీ వారు ఎంతో సంతోషంగా చెప్పారు.


---


విజయనగరం

# గుడ్ ఫ్రైడే, ఈస్టరు ఆరాధనలతో నూతన ప్రాంగణం ప్రారంభం!

దేవుని సహకారం.. విశ్వాసుల కానుకలతో అత్యద్భుతంగా నిర్మాణంగావించుకుంటున్న 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' ప్రారంభించబడింది. సెల్లార్‌ను ప్రస్తుతానికి పూర్తిగావించారు. సకల సదుపాయాలతో ప్రారంభించబడిన సెల్లారే చర్చి రూపం సంతరించుకుని ఆశ్చర్యంగొలుపుతుందని, మరి పూర్తిగా నిర్మించబడితే అదో అద్భుతమే కాగలదన్న సాక్ష్యాన్ని పొందుతోందీ సంఘ నిర్మాణం.. అందుక్కారణం – 'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్.జాన్ కృషి, పట్టుదల నిబద్ధతలే అంటున్నారు విజయనగర కాపర్లు, విశ్వాసులు. ఆయన అహర్నిశలు సంఘ నిర్మాణం కోసమే శ్రమిస్తుంటారని, దానికి తగ్గట్లే విశ్వాసులు, పెద్దలు వారి మాటను కాదనజాలరని తెలుస్తోంది. ఏ విదేశీ ధనంపైగాని, డొనేషన్లు సేకరణగాని తుదకు అప్పుగానైనా ఎవరియొద్దనుంచీ ధనం కూర్చక, కేవలం దేవునిపై నమ్మకంతో విశ్వాసుల అండతో సాగుతున్న నిర్మాణకార్యక్రమాలు ఆశ్చర్యానికి లోనుగావిస్తుంటాయన్న చర్చలు జరగని రోజులేదు.


పాస్టర్ & ప్రెసిడెంట్
రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్


సెక్రటరీ : 'సంఘమిత్ర'
డా.ఆర్.ఎస్.జాన్


ట్రెజరర్
ఎం.ఎ.నాయుడు

నిర్మాణ కార్యక్రమాల్లో ఉంటూ.. ప్రభువును ప్రకటించే మెస్సియా మార్చ్, క్రిస్మస్ ఆరాధన, నూతన సంవత్సర వేడుక, సిబిసియన్‌సి సభలు, బహిరంగ సభలు నిర్వహించుట 'సిమ్స్' సంఘానికే చెల్లిందన్న ఘన సాక్ష్యం కలిగున్నారు సంఘస్తులు. అంతేగాక ఈ పరిస్థితుల్లోను అవసరార్థమై వచ్చే అనేకుల అక్కరలూ ఆ సంఘం తీర్చుట ఒకింత ఆశ్చర్యమే కలిగించకమానదెవరికైనా! ఇన్ని రకాలుగా సంఘం సేవలో వాడబడుటలో 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ నాయకత్వమే కారణమని అందుకు పాస్టర్ రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్, ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు, సంఘపెద్దలు, విశ్వాసుల కృషిని సేవా భారాన్ని అభినందించని వారు లేరనుట అతిశయోక్తికాగలదు. ఇది విజయనగరంలోగల కాపర్ల, విశ్వాసుల మాటల సారాంశానికి అక్షర రూపం మాత్రమే!



---

# నాయకత్వపు విలువలు

నిస్సహాయమైన, నిరీక్షణలేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారిపోతున్నాయి. జీవితములోని ప్రతిరంగములోను నాయకత్వపు లోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిథిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్త బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.


యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్ధుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రిన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (ఫిలిప్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి.

అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

**"పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.** – తీతు 2:7


బిషప్.ఎం.ఎ.పాల్

**"నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని"** తీతుకు 1:5. **"ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము"** – తీతు 1:10-12. దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

**<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>**

**ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యధార్ధవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి.** – సామెతలు 29:18

**"యదార్ధముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును"** – సామెతలు 28: 18. నాయకుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్ధంగా జీవించే వాడై యుండాలి. ఎటువంటి భాద్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్ధుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్ధులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

**"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".** –యిర్మియా 23:3,4

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

---

# వేదాల్లో ఎవరికీ కనబడని యేసు వీళ్లకే కనబడ్డాడా!
## : పుట్టా సురేంద్రబాబు


అపొ.రంజిత్ ఓఫీర్


గుండాబత్తిని దేవదానం

(మొదటిపేజీ తరువాయి) రొంపిచర్ల, యు.ప్రసాదరావు, జేమ్స్ జయశీల్ తదితర క్రైస్తవులందరూ ఉన్నారు. వారందర్నీ ఆయన్ని నిరూపణకు పిలుస్తున్నారు.

**గుండాబత్తిని గురించి...!**

గుండాబత్తినైతే ఫోన్‌లో.. 'నాకు తోచింది రాసాను. నచ్చితే తీసుకోండి. నచ్చకుంటే విడిచిపెట్టండి. దీనిమీద చర్చించేదేమీ లేదని అన్నారు' అని ఆ పుస్తకంలో పుట్టా సురేంద్రబాబు రాసారు. గుండాబత్తిని రచనలు వెర్రోళ్లకే నచ్చుతాయి.. మోసకరంగా మందిని వెనకేసుకుని తిప్పుకుంటారు.. అంటూ, బైబిల్లో అర్థంకాని యేసు వీరికి వేదాల్లో కనబడ్డమేంటని ప్రశ్నిస్తున్న వారెందరో క్రైస్తవుల్లోనే కలరు. గుండాబత్తిని గురించి ఆయనింకా ఇలా రాసారు.

<u>1) గుండాబత్తిని వారి నివేదిక :</u>

ఎ) నాకు తెలిసిన దానిని నేర్పిస్తాను. నాకు తెలియని దానిని ఎవరైనా నేర్పితే నేర్చుకుంటాను.

బి) నేను వేదాధ్యయనం చేసి "వేదాలలో యేసుప్రభువు దర్శనం" అను ఈ చిరు గ్రంథం వ్రాసాను. సి) నా ఈ పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించి తమరి అమూల్యమైన అభిప్రాయాలను తెలియజేయాలని కోరుకుంటున్నాను.

**సురేంద్ర :** ఏమండీ గుండాబత్తిని వారూ! వేదాలను అధ్యయనం చెయ్యడమంటే ఏమిటండీ! దాశరథి రంగాచార్యుల తెనుగు వచనమో, దయానందుల వారి మార్గంలో ప్రయాణిస్తూ వేదాలను తెనుగులోకి తేవాలని కృషిచేస్తున్న మర్రి కృష్ణారెడ్డి గారి, చతుర్వేద సంహితలోని మంత్రాలను చదవడమోనోనా? బాగుంది, గొప్ప అధ్యయనమే. ఇంతకూ, దాశరథి గారి తెనుగు అనువాదమె సరిగ్గా అర్థంకాని స్థితిలో ఉన్న మీకు, తెలుగు లిపిలో ఉన్న వేదమంత్రాలకు అర్థం ఎలా తెలిసిందండీ! ఇకపోతే మీ ఇంగ్లీషు అనువాదమే ఎవరిది? అది చదివితే వేదం అర్థమయినట్లవుతుందని ఎలా అనుకున్నారు? ఎవరన్నారు? అవన్నీ అలా ఉంచి, సరిగా అర్థంకాని దాశరథి రచన, అసలే అర్థం కాని తెలుగు లిపి సంస్కృత వేదం, ఆంగ్లానువాదం అన్న మూటినీ పిండి యేసునెలా దర్శించి, వెలికితీశారు తండ్రీ!

2. వేదాలలో నుండి రకరకాల దర్శనాలను పండితులు ప్రతిపాదించారు గానీ, అవేవీ నిలబడక చివరికి 6 దర్శనాలు మాత్రమే నిలబడ్డాయి. వాటినే షడ్దర్శనాలంటారు.

**సురేంద్ర :** గుండాబత్తిని వారూ! మీ పైమాటను బట్టి, మీకటు వేదమూ తెలియదు, ఇటు షడ్దర్శనాలూ తెలియవని నాకైతే తేలిపోయింది. బైబిలును పట్టుకున్నాయనవు, దాన్ని పట్టుకొని పోక, తెలియని వాటిని గురించి తెలుసుకుంటూ, మరి కొందరు తెలియని వాళ్ళకు దారి చూపబోవడం ఎంత ప్రమాదకరం?! అని ప్రశ్నించారు పుట్టా సురేంద్రబాబు. దీనికి వారేం చెబుతారో చూడాల్సిందే!

ఇతరుల గ్రంథాలను బట్టి యేసుక్రీస్తుని బోధించుట తప్పుడు విధానమని 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతూనే ఉంది. ఇతర గ్రంథాలనుబట్టి బోధించినోళ్లు జ్ఞానం లేని వెర్రోళ్లు.. అల్పసంతోషులే అన్నది వాక్యంలో పట్టున్నవారి వాదన. సంస్కృతం ఎరుగని వీరికి వేదాలెలా అర్థమయ్యాయి అన్న ప్రశ్న నేడు పుట్టా సురేంద్రబాబు సంధించారు. ఓ రకంగా అది తప్పుడు విధానంతో, మోసకరంగా అమాయక జనాంగాన్ని క్రైస్తవంలోకి మళ్లించే కుటిల పన్నాగమే అనీ అన్నారాయన. ఇటువంటి వారివల్లే "నా నామము అన్యజనుల మధ్య దూషింపబడుతుందని" నాడే యేసు హెచ్చరించారు. నేడది ఈ విధానా నెరవేరుటకు వీరు కారకులగుట, అందునా క్రైస్తవ పండిత ముసుగున చలామణీ అగుట, అట్టివారే ఎందరో వీరి పంచన చేరి తామో జ్ఞానులమన్నట్లు భ్రమించుట చూడగలుగుతున్నాం. వీరిపై రాజ్యాంగం ప్రకారం కేసులు పెట్టి జైలుకు పంపాలని నిజంగా దేవుని వాక్యమును ప్రేమించే వారెందరో కోరుతున్నారు. రాబోవు రోజుల్లో అదెలాగూ తప్పదంటున్న వారూ నేడెక్కువగానే ఉండుట క్రైస్తవబోధలకు బలం.

బైబిల్లో యేసుని గురించి చెప్పేదే అర్థంగాని వీరు, ధన సంపాధనా, అనవసర ఆధిక్యతలకై వెంపర్లాటలో కొట్టుమిట్టాడుతున్న కోవకు చెందిన వారే అన్నది వాక్యంలో పట్టున్న వారి వాదన. అలాంటి వారికి సరైన కుటుంబ సాక్ష్యాలూ ఉండవంటున్నారు వారు. కుటుంబం కట్టబడాలంటే.. బైబిల్లో వాక్యాలే అనగా వాక్యమైన యేసే తోడుండాలి. అనవసర వివాదాలకు తెరతీసే రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమనిపించే ఏ ఇతర రచనలైనా బోధలైనా తగవంటున్నారు. బైబిలు ప్రకారం తండ్రియైన దేవున్ని యేసుక్రీస్తుని బోధించాలి. అందుకు తగ్గ ఉపమానాలను చెప్పాలి. ఉపమానాలంటే – ఇతరుల గ్రంథాల్లోవి కాదు, అందు చెప్పబడిన దేవుళ్లను, దేవతలను విమర్శించుట కాదు. వారి దేవుళ్లు చెడ్డవారంటూ, సాతానులంటూ, యేసే పరిశుద్ధుడని పోల్చుతూ చేసే బోధ దౌర్భాగ్యకరం. అది వివాదాస్పదం.

'క్రైస్తవనాడు' తొలినాళ్ల నుంచీ ముందు పేజీలో దేవుని గురించి రాస్తూనే ఉంది. అందెక్కడా ఇలాంటి దౌర్భాగ్యకరమైన వివరణలుండవు. లోక సంబంధ జరిగిన, జరుగుతున్న విషయాలను క్రోడీకరిస్తూ 'భాగ్యమైన' వాక్య విశ్లేషణ చేస్తుందన్నది తెలుగు రాష్ట్రాల్లో అనేకులు 'క్రైస్తవనాడు' రాతలను గురించి ఇస్తున్న సాక్ష్యాలు. అందుకు దేవునికి స్తోత్రము. మరింత విశ్లేషణ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులు చదువగలరు. – బ్రదర్ వైకెయార్

---



**బిజెపి ప్రభుత్వం పడిపోతుంది?**
**పి.డి.సుందర్రావు నోటి దురుసు!**
(వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

# ACCREDITATION: THE PHENOMENON FOR THEOLOGICAL EDUCATION IN INDIA



**Dr. Nireekshana K. Kancharla**
MA,MA,MBA, M.Div, M.Th, D.Min. (Ph. D, AU, AP)
**Director - Maranatha Veda Patasala,** Hyd.

**H**eartfelt appreciations to "CHRISTAVANAADU" for elevating the most relevant and thought-provoking issue that Christian community facing today.

The increasing demand for theological education in India has given rise to a mushrooming of new colleges and bible schools. While this proliferation reflects a genuine desire for access to theological education, the rapid growth and commercialization of theological education has led to negative side-effects. Many of these new schools offer only light or 'fast food style education.' They have no libraries, no developed curriculum, no consistent educational framework and even no accreditation or affiliation but offering bogus degrees to the students. Therefore, accreditation is the phenomenon that everyone, who desires to join theological institution, must perceive and understand.

**Accreditation** falls under a different jurisdiction from that of obtaining the central government's recognition. The UGC (University Grants Commission) and AICTE (All India Council for Technical Education) each have an autonomous accrediting body in India. [1]The National Assessment and Accreditation Council (NAAC) is under the UGC, while the National Board of Accreditation (NBA) works with AICTE for technological education.[2] Originally, schools that taught general education were able to ask for assessment and accreditation, but now evaluations are mandatory.[3] In addition, the UGC superintends Open and Distance Learning (ODL). The Distance Education Bureau (DEB) is under the UGC and is currently overseeing distance education after the dissolution of the Distance Education Council (DEC) in 2012.[4]

Christian schools are even more difficult to assess, especially evangelical institutions, because they lack a common accreditation system outside the UGC. There are two accrediting organizations that are familiar in India: Asia Theological Association (ATA) and the Board of Theological Education of the Senate of Serampore College (BTESSC).

Most of the seminaries affiliated with BTESSC tend to train their students towards clergy preparation for the mainline churches. Asia Theological Association (ATA) emerges as the leading accrediting body among the evangelicals, with the patronage of World Evangelical Fellowship (WEF), monitoring and regulating Theological Education in India.[5]
Also, the recent decades have seen the birth of many other evangelical accrediting agencies: National Association for Theological Accreditation (NATA), Senate of Indian Institute of Missiology (IIM), Pentecostal Association for Theological Accreditation (PATA), Baptist Association for Theological Accreditation (BATA) and International Association for Theological Accreditation (IATA). IIM largely duplicated Serampore's centralized system of administration and assessment. Apart from adding to the logistical and administrative complexity, it remains as an unsuccessful evangelical adaptation of Serampore model. Pentecostals and Baptists have felt the need for their own accrediting agency but the impact of PATA and BATA are yet to be seen.[6]

A recent phenomenon in Indian Theological Education is the pursuit of university accreditation. Currently, there are two University Grants Commission (UGC) approved Christian Universities in India: Martin Luther's Christian University, Shillong and Sam Higginbotom Institute of Agriculture, Technology and Sciences (SHIATS), Allahabad. South Asia Institute for Advanced Christian Studies (SAIACS) offers M.A. in Christian Studies and M. Th. (M.Phil) in partnership with Mysore University. Acts Institute has maintained affiliation with Andhra University and offering Ph.D in Christian Studies.[7]

Apart from this ATA accredited degrees like B.Th and M.Div are recognized by Madras University and made available for the B.Th and M.Div candidates to do M.A in Christian Studies and further M.Phil in Christian Studies in Madras University. Recently, ATA also had an affiliation with Martin Luther's Christian University.[8] There are also some international affiliation colleges in India which follow different educational system such as American.[9]
There are several institutions in India which offer fake theological degrees for a nominal fee. Arles observes such a trend, "In the other streams (among the evangelicals) there are plenty of either honorary or cheap degrees that are obtained without real education. This lowers the standard and hence is an unwelcome development in theological education in India."[10]

Dubious institutions are the ones without qualified faculty (or no faculty), without well designed curriculum, without adequate facilities, rather offer theological degrees for cheap price tags. This problem persists due to several reasons: desire to just get a degree for vocational reasons without the willingness to go through the rigors of training, to raise one's social standing among their peers, etc.
Mostly, pastors, who want higher respect in their church, tend to fall victim and become perpetuators of such unethical practice.

There are several institutions in India which offer such dubious degrees. For Example: University of Jerusalem, Ezra University, Faith Theological Seminary in Bangalore, to name a few.[11] This development in Current Theological Education not only threatens the integrity of the Theological Education in India, but also undermines the process of preparing future Christian leaders for mere material gain. Church in India, together with the theological institutions, should wage active campaign by spreading awareness about such dubious institutions and put an end to this cancerous development.

[1] Ashoka Chandra, "Towards an Indian Accreditation System" in Quality Assurance in Higher Education, edited by Alma Craft (London: Falmer Press, 1992), 96.

[2] Pratibha Khanna, "Transnational Education: Issues and Implications," in Education in India, edited by Shubha Tiwari (New Delhi: Atlantic, 2007), 82.

[3] N. Jayaram, "Higher Education in India: Massification and Change," in Asian Universities: Historical Perspectives and Contemporary Challenges, edited by Philip G. Altbach & Toru Umakoshi (Baltimore: Johns Hopkins University Press, 2004), 98.

[4] Distance Education Bureau, "Homepage," University Grants Commission, accessed January 20, 20, http:// www. ugc. ac.in/ deb/index. html.

[5] Gnanaraj, "Current Trends in Evangelical Theological Education in India," Journal of NATA 2/1 (May 2012): 51.

[6] Gnanaraj, "Current Trends in Evangelical Theological Education in India, 58.

[7] Gnanaraj, "Current Trends in Evangelical Theological Education in India, 59.

[8] A Report was given by Dr. Paul Cornelius, Regional Secretary of ATA India in AGM on 27 August, 2015 at Union Biblical Seminary, Pune.

[9] Education accreditation in the United States is more complicated than in many other countries because there is not a single authority, it is not governed by law, and it is a voluntary process. In addition, there are several types of accreditation. For detail explanation about US system of accreditation see Peggy Bell Hendrickson, "Bogus Institutions and Accrediting Bodies," Transcript Research, Revised February 2013, accessed https://cdn.shopify. com/s/ files/1/0910/3412 /files/Bogus.pdf on 20 January 2016.


[10] Siga Arles, "Theological Education in India," Siga Arles and Gnanaraj D eds., Towards Indigenous Missions and Theological Education, (Bangalore: CFCC, 2012), 186.

[11] Gnanaraj, "Current Trends in Evangelical Theological Education in India, 59.

'మన దేశంలో ఆధ్యాత్మిక చదువులకు సంబంధించి, డా.నిరీక్షణ కంచర్ల (హైద్రాబాద్) గారు వ్రాసిన ఈ సంచలనాత్మకమైన రచన 'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం. దీనిపై మీ స్పందనను తెలియజేయగలరని ఆశిస్తున్నాం. ఈ ఆర్టికల్ తెలుగు తర్జుమా తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ! - ఎడిటర్

## బ్రదర్ షఫీ.. పలాయన వాదం!
## వార్తపై స్పందన! 'క్రైస్తవనాడు' ప్రతిస్పందన!!

మార్చి నెల 1-15 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన 'బ్రదర్ షఫి.. పలాయనవాదం'! అన్న దానిపై చాలామంది రకరకాలుగా స్పందిస్తున్నారు. ఎవరెలా స్పందించినా.. విన్నదాన్ని బట్టి, సికింద్రాబాద్ ప్రాంతంలో ఎందరో సేవకుల చర్చలను బట్టి ఆ వార్త ప్రచురించబడింది. నిజానిజాలు అందరికీ తెలియాలన్నదే 'క్రైస్తవనాడు' కోరుతోంది. వారి స్పందనా తెలిపితే ప్రచురిస్తాం. మతబేధాలు కల్గించే ఎన్నో అంశాలు సోషల్ నెట్‌వర్క్‌లలో అప్‌లోడ్ చేస్తున్నారు.. డిలిట్ చేసేస్తున్నారని 'క్రైస్తవనాడు'కు ఎందరో తెలుపుతున్నారు. అందుకొన్ని 'క్రైస్తవనాడు' దగ్గర ఉన్నాయి. అవసరమొచ్చినప్పుడు ప్రతిదాన్ని బయటపెడుతూ ప్రశ్నిస్తాం. దుర్భోధకులెవరైనా జవాబు చెప్పక తప్పని పరిస్థితిని కల్పిస్తామని ఈ సందర్భానా తెలియజేస్తున్నాం. వీటికి ముగింపు పలికేందుకు అందరూ కృషిచేయాలని కోరుతున్నారెందరో! సత్యం తెలుసుకునేందుకు ఏ గ్రంథాన్నిబట్టి ఆ గ్రంథాన్నే పరిశీలించాలి. మరో గ్రంథాన్ని పరిశీలించుటైనా, విమర్శించుటైనా తగదంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. ఒకరి గ్రంథాన్ని బట్టి మరో మత గ్రంథాన్ని పరీక్షించవచ్చా అన్నది బైబిల్లో పట్టున్నవారి ప్రశ్న! అలా పరీక్షించుట వల్ల వివాదాలే ఏర్పడతాయి. కాబట్టి అది తగనిపనని హితవు పలుకుతున్నారు బైబిలు బోధకులు. హితోక్తులు వినుట శ్రేయస్కరం!



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే..?!
అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...
'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

# సువార్త ప్రకటనలో అన్యగ్రంథాల ప్రస్తావన వాక్య విరుద్ధమే !



బ్రదర్ మూర్తి జేమ్స్
విశాఖ

మన దేశంలో మతమార్పిడి చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలన్న దృక్పథంలో పాలకులున్నట్లు వింటున్నాం. ఇప్పటికే మన ఇరుగు పొరుగునున్న రాష్ట్రాల్లో అందుకు నిదర్శనాలెన్నో కనబడుతున్నాయని తెలుస్తోంది. చట్టాన్ని అమలు చేసారు. సువార్త ప్రకటన చేయడానికి దేవాలయాల దగ్గర పరిధి నిర్ణయించారు. దీనికి కారణం - కొందరు క్రైస్తవుల బోధలే. గత 10 సంవత్సరాల నుంచే తెలుగు రాష్ట్రాల్లో సువార్త ప్రకటనల్లో ఇతరుల విశ్వాస సంబంధమైన గ్రంథాల ప్రస్తావన ఎక్కువగా ఉంటోంది. నిజానికి సువార్త ప్రకటనల్లో, ప్రారంభపు సంఘ నాయకులుగాని, అపొస్తలులు గాని, ప్రవక్తలైనా, చివరికి యేసుక్రీస్తు అయినా అన్య గ్రంథాలనుండి బోధించిన దాఖలాలు పరిశుద్ధ గ్రంథమందు మనకు కానరావు. కాని, నేడు బోధకుల సమూహంలో కొంతమంది అదే పనిగా తాము ప్రత్యేకులం అనిపించుకొనేందుకో లేక దానివల్ల గొప్పతనమొస్తుందనో తెలియదు గాని అదే పనిగా ఇతరుల గ్రంథాలనుండి క్రీస్తును చూపించడానికి ప్రయత్నం చేయడం ఎంత విడ్డూరమో? మరెంత దౌర్భాగ్యమో? ఆలోచిస్తే తెలిసిపోతుంది.

## పూర్వపు భక్తులు సువార్త ఎలా ప్రకటించారో చూద్దాం..

**నాకియ్యబడిన ఉపదేశమును ముఖ్యమైనదిగా ఎంచి మీకు అప్పగించితిని అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. - 1 కొరింథీ. 15:3**

**లేఖనముల ప్రకారము, క్రీస్తు మరణ పునరుత్థానాల గురించి పౌలు ప్రస్తావిస్తూ, లేఖనాలతో సరిపోల్చుతూ సువార్తను ప్రకటించాడు గాని, నేడు మనలో అనేకులవలె గ్రీకు పురాణాలలోకి గాని, వారెరిగిన మరికొన్ని ఇతర మత గ్రంథాలలో గాని యేసు ఉన్నట్లు వారెక్కడా ప్రస్తావించలేదు. లేఖనాలలో ఉన్న క్రీస్తును పూర్తిగా అర్థం చేసుకోలేని వారు సంస్కృత భాషలోనున్న వేదాల్లో క్రీస్తు గలడనుట విడ్డూరమే. పరిశుద్ధ గ్రంథంలో ఏ ప్రవక్త అయినా ఇతర మత గ్రంథాల ప్రస్తావన తేనేలేదు. మన రక్షకుడైన యేసుక్రీస్తు బోధనే మనం ఆదర్శంగా తీసుకోవాలి.**

**<u>యేసుక్రీస్తు బోధనా పద్ధతి :</u> పితరుల పారంపర్య ఆచారాలకు పట్టంగట్టి దేవుని ఆజ్ఞలను నిరర్థకము చేస్తున్న నాటి జనాంగాన్ని పూర్వపు ప్రవక్తయైన యెషయా చెప్పిన ప్రవచనాన్ని యేసు ఎత్తి చూపినట్లు చదవగలం.**

మరియు యేసు వారిని చూచి – ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను. ఇది ప్రభువు వలననే కలిగెను. ఇది మన కన్నులకు ఆశ్చర్యముగా ఉన్నది. అను మాట మీరు లేఖనములలో ఎన్నడును చదవలేదా?
– మత్తయి 21:42.

అందుకాయన వారితో ఇట్లనెను – తానును తనతోకూడనున్న వారును ఆకలిగొనినందున దావీదుకు అవసరము వచ్చియున్నప్పుడు అతడు చేసినది మీరెన్నడును చదవలేదా? – మార్కు 2:25

**వారి తప్పులను ఎత్తిచూపుతూ, వారిని సరిచేయడానికి పూర్వపు ప్రవక్తల ప్రవచనాలనే తప్ప అన్యుల విశ్వాసాలను ఎక్కడా యేసు ప్రస్తావించలేదు.**

<u>పేతురు</u> ఈ సంగతి యెరూషలేములో కాపురమున్న వారికందరికి తెలియవచ్చెను గనుక వారి భాషలో ఆ పొలము అకెల్దమ అనబడియున్నది; దానికి రక్తభూమి అని అర్థము. ఇందుకు ప్రమాణముగా – అతని ఇల్లు పాడైపోవుగాక. దానిలో ఎవడును కాపురముండక పోవుగాక అతని యుద్యోగము వేరొకడు తీసికొనునుగాక అని కీర్తనల గ్రంథములో వ్రాయబడి యున్నది – అపొ.కా. 1:19,20.

ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను – నేనెల్లప్పుడు నా యెదుట ప్రభువును చూచుచుంటిని ఆయన నా కుడిపార్శ్వముననున్నాడు గనుక నేను కదల్చబడను. – అపొ.కా. 2:25

**అయితే దావీదు క్రీస్తును గురించి ఇట్లనెను.. ఇదీ వారి గ్రంథాల్లోనిదే ఇతర గ్రంథాల్లోనిది కాదన్నది గమనార్హం.**

అతడు ప్రవక్తయై యుండెను గనుక – అతని గర్భఫలములోనుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి.... నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా ఉంచుపర్యంతము నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను – అపొ.కా. 2:30,35.

**<u>ఫిలిప్పు :</u>** అందుకు ఫిలిప్పు నోరు తెరచి ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసుని గూర్చిన సువార్త ప్రకటించెను – అపొ.కా. 8:35

**<u>పౌలు :</u>** అతనికి ఒక దినము నియమించి, అతని బసలోకి అతనియొద్దకు అనేకులు వచ్చిరి. ఉదయమునుండి సాయంకాలమువరకు అతడు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములో నుండియు ప్రవక్తలలోనుండియు సంగతులెత్తి యేసుని గూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను
– అపొ.కా. 28:23.

వెలుగు ప్రచురింపబోవునని ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని. – అపొ.కా. 26:23 **వారు పూర్వపు లేఖనాలనే తప్ప మరేమియు బోధించలేదని వ్రాయబడితే, నేడు మనవారు మాత్రం బైబిలు కంటే వేదాలే గొప్పవంటూ, బైబిలు కన్నా ముందే వేదాలున్నాయని, అవి గొప్ప గ్రంథాలు, వాటిని చదవండని అనటం ఎంతో దురదృష్టకరం. బైబిలు పరిశుద్ధాత్మ ప్రేరణలో వ్రాయబడినదని, దేవుని ఆత్మావేశం వలన కలిగిందని, ఎరిగిన వీరిట్లు ప్రచారం చేయుట హేయం. ఇకనైనా అట్టివారు కళ్ళు తెరవాలి. లేఖన సత్యాలను గమనించాలి.** నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలకడగా ఉండుము; నీవీలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు – 1 తిమోతి 4:16. **నీ బోధను గూర్చి జాగ్రత్త! అన్న దేవుని మాటకు విలువివ్వని వారినేమనాలి? ఆలోచించాలి!**

## అన్యులకు సువార్త ఎలా ప్రకటించాలో చూద్దాం...

**అన్యజనులకు అపొస్తుడులుగా ప్రత్యేకంగా ఎన్నుకోబడిన వ్యక్తి పౌలు అని మనకు తెలుసు.**

నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను దానిమీద – తెలియబడిన దేవునికి అని వ్రాయబడియున్నది కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తికలిగియున్నారో దానినే మీకు ప్రచురపరచుచున్నాను – అపొ.కా. 17:23

**సృష్టి పుట్టుపూర్వోత్రాలను గురించి మాట్లాడుతూ సృష్టికర్తను పరిచయం చేస్తున్నాడు పౌలు.**


యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతిమనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవుని తడువులాడి కనుగొందురేమో యని తన్ను వెదకునిమిత్తము నిర్ణయకాలములను వారి నివాస స్థలముయొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మానమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. – అపొ.కా. 17:26–28

**ప్రకృతి దగ్గర మొదలుపెట్టిన బోధను మనిషి పుట్టుపూర్వోత్రాల దగ్గరకు తీసుకొచ్చాడు పౌలు. దేవునిని తండ్రిగా, ప్రేమమూర్తిగా ఆయన గొప్పతనాన్ని వివరిస్తున్నాడు. అందుకు ప్రకృతిని, మన జీవన విధానాన్ని మాత్రమే ఉపమానంగా తీసుకున్నాడు. అన్యగ్రంథాలను కాదు.**

– అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేము కూడా మీ స్వభావము వంటి స్వభావముగల నరులమే. మీరు ఈ వ్యర్థమైనవాటిని విడిచిపెట్టి, ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము. ఆయన గతకాలములలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువనిచ్చెను. అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును ఫలవంతములైన రుతువులను దయచేయుచు, ఆహారము అనుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలు చేయుటచేత తన్ను గూర్చి సాక్ష్యములేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి – అపొ.కా. 14:15–17.

**ఈ శీర్షికలో అప్పుడప్పుడు ఇలా ఇతరులు వ్రాసినవి ప్రచురిస్తున్నాం. దీనిపై మీ అభిప్రాయాలు తెలియజేయచ్చు. మీరు కూడా ఇటువంటివి వ్రాసి పంపొచ్చు - ఎడిటర్.**

25th Anniversary



Soldiers of Christ Ministries India
Please Come & be Blessed

Krupa Nidhi Fellowship
Every Sunday & Friday
5.pm at Parsigutta X Raod
above Abhishek Hospital

REV.DR.K.J.UDAY ROY BHUSHAN, *Prophet for grace period, Founder / President of Soldiers of Christ Ministries India, C.E.O. of Little Soldiers Foundation. Cell : 9391080522 / 8801441277*

# క్రైస్తవ ఆస్తులు హాంఫట్!

(మొదటి పేజీ తరువాయి)

### ఇంకెక్కడి 'చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రాఫసీ'?!

తూ.గో.జిల్లా నుంచి ఒడిస్సా వరకు అనేకచోట్ల దేవుని సేవ చేసేవారు దివంగత సేవకులు బిషప్ జోసఫ్ తదితరులు. 'చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రాఫసీ' పేరట సంస్థ నేర్పరచి రాజమహేంద్రవరం నడిబోడ్డున కొన్న ఆస్తులు ఆయన మరణాంతరం కుటుంబీకులు అమ్మకంతో అన్యాక్రాంతమవడాన్ని విశ్వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

'చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రాఫసీ' కాలగర్భంలో కలిపివేయబడి బిషప్ జోసఫ్ చర్చ్ అని కొత్తపేరు సంతరించుకుంది. బిషప్ జోసఫ్ కుమారునిపై అనేక రకాల వివాదాలున్నాయి. వాటినుంచి బయటపడేందుకే ఆస్తుల్ని అమ్ముతున్నాం.. బాకీలు తీరుస్తున్నాం. అన్నది బిషప్ కోడలు సోని సునంద, ఆమె తండ్రి రెవ.టి.విల్సన్‌ల వివరణ. ఈయన విశాఖలో ఓ పాస్టర్స్ ఫెలోషిప్‌కు అధ్యక్షులు కూడాను.

ఇప్పటికే కోట్లాది రూపాయల ఆస్తులు అమ్మివేసారన్నది ఆ సంఘంలోనున్న కొందరి వాదన. సంఘం దేవునిది.. ఆస్తులు దేవుని సేవకే చెందాలి. ఆస్తుల అమ్మకాన్ని అడ్డుకొంటాం. అందుకెంత దూరమైనా వెళ్తామంటున్నారు సంఘపెద్దలు, విశ్వాసుల్లో కొందరు.

సంస్థ పేరునున్న ఆస్తుల్ని అమ్ముకొనే పరిస్థితి మాకు లేదు. మా మామగారి పేరున ఉన్న వాటిని అమ్ముకొనే అవకాశం మాకుంది. దాన్నెవరూ ప్రశ్నించజాలరన్నది ప్రస్తుత సంఘకాపరి శ్రీమతి సోనీ సునంద్ వాదన. బిషప్ జోసఫ్ దంపతుల ఏకైక వారసుడు (దత్తపుత్రుడు) విజయ సునంద్, ఆయన శ్రీమతి మరియు బిషప్ జోసఫ్ కోడలు శ్రీమతి సోనీ సునంద్ లు 'క్రైస్తవనాడు' అడిగిన దానికి పై విధంగా స్పందించారు. శ్రీమతి సోనీ సునంద్ తండ్రి మరియు పాస్టరు అయిన రెవ.టి.విల్సన్ దీనంతటికి కారణమనీ తెరవెనకుండి తతంగం నడిపిస్తూ నాకేంతెలియదు అంటుంటారన్నది సంఘపెద్దల, విశ్వాసుల అభియోగం. 'క్రైస్తవనాడు' ఆయన్నీసంగతే అడిగింది. దానికాయన వారన్నట్లే నాకేం సంబంధం బ్రదర్? అది వారి ఆస్తి! అందుకు సంబంధించిన సంగతులు నా అల్లుడు కూతుళ్లే చూసుకొంటారు. మధ్యలో నా ప్రమేయం ఏమీ లేదంటారు రెవ.టి.విల్సన్.

ఇప్పటికే అమ్మబడిన ఆస్తుల లావాదేవీల్లో మధ్యవర్తిత్వం నెరపింది కొయంబత్తూరుకు చెందిన ప్రముఖ సేవకుడన్నది తెలుస్తోంది. ఈయన తెలుగు క్రైస్తవులకు పరిచయస్తులే. ఈయన కుమారుడు గతంలో యాక్సిడెంట్‌లో చనిపోయారు. ప్రవచనాలు చెబుతుంటారని కొందరు సేవకులు ఈయన గురించి చెప్పుకుంటుంటారు. ఈయన మధ్యవర్తిత్వంలోనే ఆస్తుల అమ్మకం సాగుతోందని, అది ఆయనకు తగదన్నది విశ్వాసుల మాట.

**మొత్తానికి ఈ ఆస్తుల గొడవల్లో విశాఖలో ఉంటున్న రెవ.టి.విల్సన్ పాత్ర ఎంత? ఆయన కుమార్తె సోనీ సునంద్ చెబుతున్నదంతా నిజమేనా? బిషప్ జోసఫ్ (లేటు) దత్తపుత్రుడు దేవరపల్లి విజయ సునంద్ నిజంగా వ్యసనపరులా? దుర్వ్యసనాలకై అప్పులు చేసారా? లేక అత్త, మామ, భార్య చేతిలో కీలుబొమ్మగా మారిపోయారా? అలా మారిపోవడానికి కారణం గృహ నిర్భందమేనా? ఇంతకూ మిగిలిన ఆస్తులైనా అమ్మకుండా సేవకోసం వినియోగిస్తారా? అవీ అమ్మేసి మొత్తం డబ్బంతా విశాఖ తరలిస్తారా? ఓ దర్శనంతో నాడు బిషప్ జోసఫ్ ప్రారంభించిన ఈ సేవకి ఇట్టి దుస్థితి రావడానికి కారణమేంటి? ఇలా అనేక ప్రశ్నలు.. జవాబులకై విశ్వాసుల వెదకులాట! దీనికి అంతమెప్పుడు? దేవుని తీర్పు ఎలా ఉంటుంది?** అని ఎదురుచూస్తున్నారెందరో! ఇటువంటి సంఘటనలను బట్టి క్రైస్తవ ఆస్తులపై, మిషనరీల సేవలపై ప్రభుత్వ అజమాయిషి తప్పనిసరిగా ఉండాల్సిందేనన్నది అనేకుల అభిప్రాయం. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వాల స్పందనెలా ఉండబోతోందో వేచి చూడాల్సిందే!

దేవుని సేవకై ఇవ్వబడిందాన్ని సొంతానికి వాడుకొంటూ సేవను నిర్వీర్యం చేసిన వారికి ఏగతి పడుతుందోనన్నది అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న ప్రజలకది తెలిసిన సంగతే! గతంలో ఎందరో సేవకివ్వబడిన సొమ్మును సొంతానికి వాడి, విలాసాలు వెలగబెట్టి నశించిపోయారు. నిజదేవున్నెరిగామంటూ బోధలు చేసే వారికే అట్టి దుస్థితి పడితే ఎలా? ఇక దేవున్ని ఎవరు నమ్ముతారు? సేవకులు తలెత్తుకుని తిరగ్గలరా? ఇత్యాది ప్రశ్నలతో నేడు సేవకులెందరో సతమతమైపోతున్నారు. జరిగిన దానిపై రాజమహేంద్రవంలోనున్న సంఘ పెద్దలు, విశ్వాసులు మరియు విశాఖలోనున్న రెవ.టి.విల్సన్, ఆయన కుమార్తె సోనీ సునంద్, అల్లుడు విజయ సునంద్ లు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

దేవుని సేవ వర్ధిల్లాలంటే సేవకుల మాటల్లో.. జీవితాల్లో యథార్థతుండాలని హితవు పలుకుతున్నారెందరో! నిమిషానికి ఒక మాట మాట్లాడే వారు సేవకుని ముసుగులో దొంగలే కాగలరుగాని వారెన్నటికీ సేవకులుగా రాణించలేరు. కాబట్టి దేవుని సేవయెడల, సేవకై కూర్చబడిన ఆస్తులయెడల బహు జాగ్రత్త కలిగుండాలని ఈ సంగతులను విన్న వారి హితవు. లేకుంటే దైవోగ్రతపాలై నశిస్తారన్నది అందరికీ తెల్సిందేనని వారంటున్నారు. తెలిసీ మోసాలు చేసే దౌర్భాగ్యులు నేడనేకచోట్ల సేవకులమని చెప్పుకొనుట కనబడుతోంది. అది వారి భ్రష్టత్వానికి పరాకాష్ట. వారి మాయలో ఎవరూ పడరాదని, ఒకవేళ అలా ఎవరైనా పడితే వారుకూడా దేవుని శిక్షకు, ప్రభుత్వాల శిక్షకు లోనుగావాల్సిందేనని ఇటువంటి వాటినెన్నో దగ్గరగా చూసిన వారు హితవు పలుకుతున్నారు. కాబట్టి అట్టి మోసగాళ్ల ఉచ్చులోపడి ఎవరూ నాశనం కారాదని కోరుతున్న వారి మాటలు వినేవారెందరు?

**(రెవ.టి.విల్సన్ గార్ని మరోసారి కలవాలని ప్రయత్నిస్తున్నాం. పూర్తి వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)**

